విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 12 డిసెంబరు 2025 | 8 పేజీలు

అలిపిరి చెక్‌పోస్ట్‌లో రెండు ఆధునిక లగేజ్ తనిఖీ వ్యవస్థలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా కెనరా బ్యాంక్ యాత్రికుల భద్రత, సౌకర్యాల పెంపు దిశగా మరో కీలకమైన అడుగు వేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులతో సమన్వయం చేసుకుని అలిపిరి సప్తగిరి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన రెండు కొత్త లగేజ్ తనిఖీ (బ్యాగేజ్ స్కానింగ్) వ్యవస్థలను గురువారం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సౌకర్యాలను కెనరా బ్యాంక్ ఎండి, సిఈఓ కె. సత్యనారాయణరాజు, టీటీడీ చీఫ్ విజిలెన్స్,సెక్యూరిటీ ఆఫీసర్ కె.వి. మురళీ కృష్ణ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ ఎండి,

2 లో

రాజమండ్రి పుష్కరిణి ఘాట్ తరహాలో..

పద్మావతి ఘాట్ నిర్మాణం

- రూ.100 కోట్లతో భక్తుల కోసం విశాల ప్రాంగణం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం సమీపంలోని స్వర్ణముఖి నది తీరంలో భారీ ఘాట్ నిర్మాణానికి రూ.100 కోట్ల ప్రణాళికను తుడా చైర్మన్ ప్రకటించారు. ఈ ఘాట్ నిర్మాణ ప్రాంతాన్ని తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించి, ప్రాజెక్ట్ వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.., ఈ ఘాటు ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన సానుకూల స్పందనతో పద్మావతి ఘాట్ నిర్మాణ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. త్వరలో పూర్తి నిర్మాణ నివేదికలు సిద్ధం చేసి, పనులను ప్రారంభిస్తామని తెలిపారు. సుమారు 200 మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణం కాబట్టి, 10 వేలనుంచి 20 వేల మందికి సీటింగ్ సామర్థ్యం కలిగిన విశాల ప్రాంగణంగా ఉంటుంది. ప్రతి రోజు గంగా ఆరతి సమయంలో ఆధ్యాత్మిక ప్రదర్శన, భక్తుల సౌకర్యాలు, భద్రత, ప్రవేశ మార్గాలపై ప్రత్యేక శ్రద్ధగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని దివాకర్ రెడ్డి తెలిపారు. ఘాట్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులకు అవసరమైన దశలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అంతేకాక, తిరుచానూరు ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఆకర్షణగా పద్మావతి ఘాట్ అభివృద్ధి ప్రాజెక్ట్ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మునిరత్నం రెడ్డి, డిస్కో శివ, శేషాద్రి, జనసేన నాయకులు వెంకట్ రాయల్, బిజెపి నాయకులు విజయ్ కుమార్, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మహాశివరాత్రి'ని వైభవంగా జరుపుదాం

ఉత్సవ ఏర్పాట్లు ముమ్మరం చేయండి

భక్తుల వీక్షణ కోసం ఎల్ఈడీ టీవీలు

ధర్మకర్తల మండలి తీర్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వచ్చే ఏడాది మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుదామని ధర్మకర్తల మండలి తీర్మానించింది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి. బాపి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించి... అజెండాలోని పలు అంశాలను ఆమోదించారు. అనుబంధ ఆలయాల్లో

2 లో

ఇంధన పరిరక్షణపై పోస్టర్ ఆవిష్కరణ

- 19, 20తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్, స్టాల్స్ ఏర్పాటు పోటీలు
- ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలో ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం తిరుపతిలో పోస్టర్లను ఆవిష్కరించారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఈనెల 14 నుంచి 20వతేదీ వరకు ఇంధన పరిరక్షణ వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా తిరుపతిలో ఈనెల 19, 20 తేదీల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తామని, ఈ ఎగ్జిబిషన్ లో విద్యార్థులకు ఇంధన పరిరక్షణ - అవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీలను నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి చదివే విద్యార్థులకు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం వుంటు ందని తెలిపారు. ఇంధన పరిరక్షణ అంశంపై సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు వక్తృత్వపు, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నారని,ఈ పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 17వతేదీన తిరుపతి నుంచి ఆన్లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు ఈనెల 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) కే.గురవయ్య,చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయప్రకాష్, ఎన్జీవో సంస్థ ప్రతినిధి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక లగేజ్ తనిఖీ వ్యవస్థలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) సిఈఓ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేయడం తమకు అత్యంత పుణ్యంగా భావిస్తున్నట్లు చెప్పారు. టీటీడీ - కెనరా బ్యాంక్ మధ్య ఉన్న బలమైన అనుబంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. టీటీడీ చీఫ్ విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ కొత్త లగేజ్ తనిఖీ వ్యవస్థలు యాత్రికుల భద్రతా ప్రమాణాలను మరింతగా పెంచుతాయని, భక్తులు సజావుగా మరియు సురక్షితంగా ప్రయాణించేలా సహాయపడతాయని అన్నారు. టీటీడీ భద్రతా మౌలిక వసతుల అభివృద్ధికి కెనరా బ్యాంక్ అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యాషన్ టూర్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర -వడమాలపేట : బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వేగం పుంజుకుంది, మోటార్ క్రీడ, ఫ్యాషన్ ఉన్నతమైన స్థాయితో ఈ టూర్ కు విశేష స్పందన లభిస్తుందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సిఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్, పవర్, మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెర్ఫార్మెన్స్ వేర్, ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అందిస్తున్నామన్నారు. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర, అభిషేక్ పాట్నిలు అత్యంత ఉత్సాహవంతమైన డిజైన్లతో ఈ టూర్ ని ఉత్సాహ పరుస్తున్నారని వెల్లడించారు. "ఫ్యాషన్, సాంస్కృతిక సంభాషణలను తీర్చిదిద్దడంలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఎల్లప్పుడూ ముందు స్థానంలో ఉంటుందని తెలిపారు. తమను ఆదరిస్తున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ సునీల్ సేథీ, ర్యాపర్ రఫ్తర్, హర్నార్ సందు, ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఫలితాలపై అవగాహన ఉండాలి

- జిల్లా వనరుల సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి

విశాలాంధ్ర-బాలాయపల్లి: భూసార పరీక్షా ఫలితాలపై రైతులకు అవగాహన ఉండాలని తిరుపతి జిల్లా వనరుల వ్యవసాయ సహాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన బాలాయపల్లిలో తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక అధిక లాభాలు సాధించవచ్చు అని తెలిపారు. తెలిపారు. ఆహార భద్రత ఆరోగ్య భద్రత పొందపచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే భూసారవంతం అవుతుందన్నారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ రైతు సేవా కేంద్రాల నుండి భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరలకేంద్రం వ్యవసాయ అధికారులు,సిబ్బంది, మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా జరుపుదాం

(మొదటి పేజీ తరువాయి) తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణరూ రూ.7.50లక్షలు... స్వామి, అమ్మవార్ల వాహనాల మరమ్మత్తుకు రూ.7.20 లక్షలు...రథాల షెడ్డు రథోత్సవం సందర్భంగా తొలగించి మరల నిర్మించుటకు రూ.1.60 లక్షలు.. .నారద పుష్కరిణిలో తెప్పోత్సవానికి రూ.6,65 లక్షలు... వాహనాలు నిలుపుదల చేయుటకు స్వర్ణముఖినది, ఏపీసీడ్స్ తదితర ప్రాంతాల్లో శుభ్రపరచుటకు యంత్రాలను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయుట... సన్నిధివీధిలో రోడ్డు మరమ్మత్తులు, కృష్ణారెడ్డి మండపం ముందు భాగంలో అలంకరణ పందిరి వేయుటకు రూ.11లక్షలు... సాంస్కృతిక కార్యక్రమాల వేదికల కోసం రూ.27లక్షలు... తాత్కాలిక సౌండ్ సిస్టం శివకాంక్షరి, జనరేటర్స్ ఏర్పాటుకు రూ.19.50 లక్షలు... సీసీ కంట్రోల్ రూమ్ రెగ్యులర్ మెయింటెనెన్స్, కంట్రోల్ రూములో సీసీ కెమెరా నెట్వర్కింగ్ పరికరాలు కొనుగోలు చేయుడానికి రూ.4.50లక్షలు...ప్రధాన ఆలయం, పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణకోసం రూ.39లక్షలు... వాకీటాకీలను తాత్కాలికంగా అద్దె చెల్లింపు పద్ధతిపై ఏర్పాటు చేసుకోడానికి రూ.1.50లక్షలు... ఎల్ఈడీ టీవీలు, ఎల్ఈడీ వీడియో వాల్, డ్రోన్ కెమెరాల ఏర్పాటుకు రూ.4.75లక్షలు... తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటుకు రూ.9.50లక్షలు... బ్యానర్లు, హోర్డింగ్స్ ఏర్పాటుకు రూ.10లక్షలు... కార్మికులకు యంత్రాలు, సామాగ్రి కోసం రూ.15.75లక్షలు... మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేక పూలు, పండ్లతో అలంకరణ చేయుటకు ఈ-టెడర్లు పిలవడం... ఫిబ్రవరి 10 నుంచి 23వ తేదీ వరకు 14రోజుల పాటు ప్రత్యేక పూల అలంకరణ కొరకు ఈ-టెండర్స్ పిలవడం... మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సిబ్బందికి యూనిఫారం కోసం ఈ-టెండర్స్ పిలవడం... 14 రోజులు నిత్యోత్సవములు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు సందర్భంగా ఫోటో, వీడియో కవరేజ్ కోసం ఈ-టెండర్స్ పిలవడం.. ఓ.అనుబంధంగా ఉన్న తొమ్మిది శివాలయాల్లో మహాశివరాత్రి రోజున బెంగళూరు పూలు, లోకల్ పూలతో అలంకార చేయుట కొరకు టెండర్ పిలవడం...బ్రహ్మోత్సవాల సందర్భంగా అదనపు పారిశుద్ధ పరివారాలను ఏర్పాటు చేడయం... వీఐపీలు, పోలీసు సిబ్బందికి ఇతర ప్రభుత్వ శాఖల నుంచి డిప్యూటేషన్ చేసిన అధికారులకు కళాకారులకు దేవస్థానం సిబ్బందికి (14 రోజులు) ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనాలు వంట పాత్రలతో కలుపుకొని వండి, వడ్డించుటకు, గిరి ప్రదక్షిణ సందర్భముగా అంజూర మండపం వద్ద, అభినందన సభలతో కలుపుకొని భోజనములు ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలవడం... శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు వాహనములు ఉంచుట కొరకు లోబాయిలో ఏర్పాటు చేసిన షెడ్డులో చేయవలసిన ఇతర పనులు చేయుటకు రూ.28లక్షలు... లోబావి నందుగల గోశాల నుంచి దేవస్థానం అతిథి గృహమైన గంగా సదన్ అతిథి గృహము రోడ్డును కలుపుతూ సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయుడంకోసం రూ.27లక్షలు... గంగా సదన్ అతిథి గృహమును కలుపుతూ సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయుటకు రూ.34.50 లక్షలు...లోభావిలో అతిథి గృహాలకు వెళ్ళు మార్గం, సేవా వివరాలు తెలిపే విధంగా శాశ్వతంగా ఉండే హెూల్డింగ్స్ ఏర్పాటుకు.. .గోశాల, టూరిస్ట్ బస్టాండులో చేయవలసిన ఇతర పనులకు రూ.14.6 లక్షలు... మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఆలయంలో ఉన్న వివిధ టికెట్ కౌంటర్లు ఒకే చోట ఏర్పాటు చేయుచున్నందున భక్తుల సౌకర్యార్థమై ప్రస్తుతం ఉన్న వెయిటింగ్ హాల్ కు, టికెట్ కౌంటర్ షెడ్డుకు మధ్య స్థలంలో లగేజీ కౌంటర్లు, చెప్పుల కౌంటర్లు రూ.38లక్షలు... భక్తుల సౌకర్యార్థమై వెయిటింగ్ హాల్ ఏర్పాటుకు రూ.37లక్షలు...ప్యాకింగ్ సెక్షన్ కౌంటర్లు ఏర్పాటు, కౌంటర్ ముందు భాగాన 80 ఎంఎం థిక్ పేపర్ ఫ్లోరింగ్ వేయడానికి రూ.2.9 50లక్షలు... దేవస్థానం నందు విభాగములకు కంప్యూటర్లు,ఏఐవో డెస్క్ టాప్ ఏర్పాటుకు రూ..4.70 లక్షలు... టికెట్ కౌంటర్లు, లగేజీ, కౌంటర్లు ఏర్పాటురు రూ.37.50లక్షలు... స్టోర్ నందు ఖాళీ డబ్బాలు, ఖాళీ గోతాలు సేకరించి లైసెన్స్ కాలపరిమితి ముగుస్తున్నందున మరలా ఒక సంవత్సరకాలానికి ఈ-ప్రొక్యూర్మెంట్ టెండర్లు, బహిరంగ వేలం ద్వారా నిర్వహించడం... మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా సన్నిధి వీధిలో రామసేతు వంతెనకు ప్రక్కన గల హెూటల్ జయంను కొంత భాగం స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ఉత్తర్వు మేరకు పరిహారం చెల్లించడం....ప్రసాదం తయారీ విభాగం కోసం స్టైలిష్ స్టీల్ లడ్డు ట్రేలు సైల్ వారిచే కొనుగోలు చేయడం... దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు ఉచితంగా కుంకుమ/విభూతి చిన్నపాటి కవర్లలో అందించడం... సాంస్కృతిక కళావేదికపై పీవోపీ, ఫైబర్ తో బొమ్మలు ఏర్పాటు చేయడం మండలి సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, మండలి సభ్యులు కలా విశాలాక్షి, గుర్రప్పశెట్టి, చాగణం శైలజ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు గాదిపాకుల గోపినాథ్ గత ధర్మకర్తల మండలి అవినీతిపై విచారన చేయాలని కోరారు. ఇందుకు ఈవో బాపిరెడ్డి అంగీకరించారు. మరి గత పాలనలో నాటి పాలకమండలి చైర్మన్ తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేపడతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

తిరుపతి రూరల్ మండలం తహసీల్దారుగా జనార్ధన్ రాజు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండల తహసీల్దారుగా జనార్ధన్ రాజు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సాధారణ కార్యక్రమంలో ఆయన అదనపు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. జనార్ధన్ రాజు మాట్లాడుతూ మండల ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను ప్రజలు సంకోచం లేకుండా తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలిపారు.

కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి తీర్మానం

విశాలాంధ్ర - శాంతిపురం: శాంతిపురం మండలం సి బండపల్లి గ్రామమునందు శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఇదివరకు ఉన్నటువంటి ఆలయం వద్దనే పునర్ నిర్మించడానికి సంబంధించి బుధవారం సమావేశమై ఒక తీర్మానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అందరి సహకారంతో ఆలయ నిర్మాణ పనులు త్వరలోనే చేపడతామని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రుద్రప్ప ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాల్సిందిగా తెలియజేశారు.

హెచ్‌జీ ఫౌండేషన్ ఆదర్శ సేవ

సి.మల్లవరం గ్రామంలో రజకులకు 'తోపుడు బండ్లు' మహిళలకు బట్టల పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం గ్రామ పంచాయతీలో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు, సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలను ప్రోత్సహించేందుకు మంచి కార్యక్రమం జరిగింది. సి.మల్లవరం పంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి తిమ్మారెడ్డి అధ్యక్షతన, హెచ్‌జీ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో రజకుల సంఘానికి చెందిన పలువురు కుటుంబాలకు ఉచితంగా 'తోపుడు బండ్లు' పంపిణీ చేశారు. ఈ బండ్లతో స్థానిక రజకుల వృత్తి అభివృద్ధి చెందడమే కాకుండా, కుటుంబాల ఆర్థిక స్థోమత పెరగడానికి తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెచ్‌జీ ఫౌండేషన్ సహకారంతో మరో మహిళకు బట్టలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సహాయంతో ఆ కుటుంబానికి ఎంతో ఆధారం లభించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ మొక్కల భారతి తిమ్మారెడ్డి అన్నారు. హెచ్‌జీ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని పేద కుటుంబాలను, ప్రత్యేకంగా జీవనోపాధి కోసం శ్రమించే రజకుల వర్గాన్ని ప్రోత్సహించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని హెచ్‌జీ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు.

ఎస్వి యూనివర్సిటీ కాంట్రాక్టు రద్దు చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - వడమాలపేట: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్టర్ గారిని కాంట్రాక్ట్ వర్కర్స్ తరఫున కలవడం జరిగింది.మూడు నెలల వేతనాలు చెల్లించలేదని వేతనాలు ఇవ్వాలని వర్కర్లతో కలిసి మాట్లాడడం జరిగింది. కాంట్రాక్టర్ రెన్యువల్ లేటు అయినందున వేతనాలు ఇవ్వలేదు రెండు మూడు రోజులు లోపల మీ వేతనాలు వేస్తాము అని రిజిస్టర్ చెప్పడం జరిగింది.అయితే కాంట్రాక్టర్ యూనివర్సిటీ అధికారులు స్కిల్లు నాన్ స్కిల్ పద్ధతి కాకుండా ఒకే పద్ధతిగా నాన్ స్కిల్గా కాంట్రాక్ట్ ఇవ్వడం సరైనది కాదని ఏఐటీయూసీగా భావిస్తున్నాం.ఎందుకంటే వాటర్ హౌస్, గార్డెన్స్, మెయింటినెన్స్, ఎలక్ట్రిషన్ ఈ నాలుగు డిపార్ట్మెంట్లో పనిచేసే వర్కర్స్ గత 15 సంవత్సరములుగా డిఎల్ఆర్ కింద పనిచేస్తూ రోజువారి 400 రూపాయలు చొప్పున నెలకి 12 వేల రూపాయలు ఇస్తున్నారు.కాంట్రాక్టర్లు వీళ్ళందర్నీ నాన్ స్కేల్ కింద చేర్చి కాంట్రాక్టర్లు కలపడం సరైన పద్ధతి కాదు.కాంట్రాక్టర్ అనేది కేవలం రెండు డిపార్ట్మెంట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది.సెక్యూరిటీ, స్వీపర్స్ ఇచ్చి ఈ స్కిల్ డిపార్ట్మెంట్లో పనిచేసే వాళ్ళందరినీ కూడా ఈ పద్ధతిలో చేర్చడం వీరికి ఇప్పుడు కాంట్రాక్ట్ పద్ధతిలో పదివేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.కాబట్టి స్కిల్ డిపార్ట్మెంట్లో పనిచేసే వారందరికీ వేతనాలు పెంచి ఇవ్వాలని లేని ఎడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.స్కిల్ డిపార్ట్మెంట్లో పనిచేసే వర్కర్స్ ఎనీ టైం 24 అవర్స్ ఏ టైం పడితే ఆ టైంలో పనిచేయాల్సి వస్తాది.దృష్టిలో ఉంచుకొని సరైన పద్ధతిలో వీరికి వేతనాలు చెల్లించాలని, వి సి ఈ వర్కర్స్ కి న్యాయం చేయాలని కోరడమైనది.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిగా రాఘవయ్య

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జిగా ఎమ్మార్పీఎస్ నాయకుడు రాఘవయ్య రాగిపట్టు నియమితులయ్యారు. ఈ మేరకు నియామకానికి సంబంధించి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు,జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ ప్రకటించారు.సమాచార చట్టం ద్వారా పౌరులు సమాచారం తెలుసుకునేలా చేయడంలోను,తద్వారా సమాచారానికి చట్టం సాధన కమిటీ చురుకైన పాత్ర పోషిస్తూ బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజు సూచించారు.

పోలేరమ్మ ముఖద్వారం నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణం పాలకేంద్ర సెంటర్ వద్ద పోలేరమ్మ అమ్మవారి ఆర్చి నిర్మాణానికి సిద్ధం అయ్యింది. పట్టణంలోని ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్ యజమాని కోనా వెంకటేశ్వరరావు గారి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆర్చి నిర్మాణ బాధ్యతలు తీసుకోనున్నట్లు ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. పాలకేంద్రం నుంచి పట్టణంలోకి వెళ్లే ఈ ప్రధాన రహదారి మొత్తం వెడల్పు 105 అడుగులు ఉందని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారు. అయితే రహదారి ఇరువైపులా ఉన్న కొన్ని ఆక్రమణలు రహదారి పైకి వచ్చి ఉండటంతో, వాటిని తొలగించి ఆర్చి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో తమ వ్యాపార స్థలాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని కొంతమంది బాధితులు ఎంఎల్ఏ రామకృష్ణ గారి దృష్టికి తెచ్చారు . దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, "ఆర్చి నిర్మాణంతో దుకాణాలు కోల్పోయిన వారికి తప్పకుండా ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి సహాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఆర్చి నిర్మాణం పూర్తైతే వెంకటగిరి పట్టణానికి కొత్త కళ ఏర్పడుతుందనే భావన పట్టణ వాసుల్లో వ్యక్తమవుతోంది. వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద పోలేరమ్మ అమ్మవారి ముఖద్వారం నిర్మాణాన్ని తమ సొంత నిధులతో ముందే చేపట్టి పూర్తిచేయడం విశేషం. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, కమిషనర్, అధికారులు,, పట్టణ ముఖ్యనేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యులకు రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు : బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పుత్తూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో నందు డి.మహేష్ అధ్యక్షతన శుక్రవారం పార్టీ సభ్యులకు ప్రజాసంఘాల నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.చంద్రశేఖర్ రెడ్డి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ దోపిడీకి గురైన వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు రద్దు చేశారని మండిపడ్డారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రజాస్వామ్య వాదులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ వెళుతుందన్నారు. అసలు స్వాతంత్ర్య ఉద్యమంలోనే పాల్గొనని వారు స్వాతంత్ర్యం సాధించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమ న్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఉద్యోగ కార్మిక కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవసరమన్నారు. కార్మికుల పని గంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగపడిందన్నారు.ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండా లని అలాంటి చైతన్యం కావాలంటే మార్క్స్ జంను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ నాయకులు గోపి ,సల్వా రాజా చారి ,మనీ, చంద్రబాబు, రమేష్, రమణ,రవి,నవీన్ ,అంబు ,తిరుమలయ్య, కృష్ణారెడ్డి, దిలీప, తదితరులు పాల్గొన్నారు.

జనవాణికి 102 వినతులు

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 102 వినతులు అందాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో రెవిన్యూ విభాగానికి సంబంధించి 39 వినతులు వచ్చాయి. వీటిలో ఎక్కువ భాగం రేషన్ కార్డులు, ఇంటిపట్టాలు, ప్రభుత్వ భూఆక్రమణలకు సంబంధించినవి అన్నీ. కాగా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వినతులు అందాయి. పోలీస్ విభాగానికి సంబంధించి 9, డి ఎం ఎచ్ ఓ కు సంబంధించి 8 , టిటిడికి సంబంధించి 7, కలెక్టర్ కు సంబంధించి 3, ఆర్డీఓ కు ఒకటి, సబ్ రిజిస్టర్ కు ఒకటి, ఆర్టీసీకి ఒకటి, హౌసింగ్ కు సంబంధించి మూడు, టౌన్ ప్లానింగ్ కు సంబంధించి రెండు, మెప్మా కు సంబంధించి రెండు, విద్యా శాఖకు సంబంధించి ఒకటి, మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగానికి సంబంధించి ఒక వినతి ప్రజల నుంచి అందాయి. జనవాణి కార్యక్రమాన్ని ఇకపై నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అధికారులను సమన్వయం చేసుకుని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్థామని ఆయన చెప్పారు. అధికారుల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపి వాటి పరిష్కరిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య,హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, ఎస్పిడిసియల్ ఏడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, మెప్మా సీఎంఎం కృష్ణవేణి, అలిపిరి ఎస్ ఐ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విఆర్ కండ్రిగ టు టిపి పాల్యం

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శిలాఫలక ఆవిష్కరణ

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు మండలం వెంకట రాజుల కండ్రిక నుంచి నాగలాపురం మండలం టీపీ పాల్యం వరకు రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం శిలాఫలక ఆవిష్కరణల చేశారు.స్థానిక రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు.ఈ మార్గంలో ప్రస్తుతం రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గతంలో వేసిన రోడ్డు కంకర లేచిపోవడం,వర్షాలు పడడంతో అడుక్కో గుంతగా మారడంతో ప్రస్తుత వాహన రాకపోకలు కూడా ఇబ్బందికరంగా మారాయి.ద్విచక్ర వాహనాలు సైతం ఈ మార్గంలో వెళ్లాలంటే వాహన చోదకులు వారి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే.ఈ నేపథ్యంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు దీనిపై ప్రతిపాదనలు పంపడంతో ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి గాను రెండు కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు స్థానిక రోడ్లు భవనాల శాఖ ఏఈ ఇజ్రాయిల్ పేర్కొన్నారు. సంబంధిత గుత్తేదారుడు ఈ మార్గంలో దాదాపు పది కిలోమీటర్ల మేర కొత్త రోడ్డు నిర్మించాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు,అంబేద్కర్ సేవా సంఘం మండల అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈడి పబ్లిక్ ప్రాసిక్యూటర్గా వేంకటేపల్లి వాసి

విశాలాంధ్ర - శాంతిపురం: శాంతిపురం మండలం వెంకటే పల్లికి చెందిన రాజా మహేంద్ర వర్మ బెంగళూరులో ఈడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంపికయ్యారు. ఈయన వెంకటే పల్లి గ్రామంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి,చదువుపై శ్రద్ధ చూపించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ప్రతి ఒక్కరూ ఈయనను ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈయనను అభినందిస్తూ వివిధ పార్టీల నాయకులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

స్క్రబ్ టైఫస్ వైరస్పై ఆందోళన వద్దు

- ఇంచార్జి డాక్టర్ సూపర్డెంట్ డాక్టర్ వెంకట చలపతి గౌడ్

విశాలాంధ్ర - గూడూరు : స్క్రబ్ టైఫస్ వైరస్ కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని,తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలు అని ప్రాంతీయ ఆసుపత్రి ఇన్ చార్జి సూపరిడెంట్ డాక్టర్ వెంకట చలపతి గౌడ్ తెలిపారు.గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ..పురుగు ద్వారా ఈ స్క్రబ్ టైఫస్ వస్తుందని,పొలాలు,ఇతర చోట్ల పనులు చేసేటప్పుడు గ్లౌజులు వేసుకోవడం,పూర్తిగా కప్పుకుంటే మేలని తెలిపారు. పురుగు కుట్టిన చోట నల్ల మచ్చ రావడం, నాలుగు రోజుల పాటు జ్వరం ఉంటుందని, వెంటనే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రికి వస్తే మందులు ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసన్న, డాక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు ఎంపీపీగా ఆదిలక్ష్మి

టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీలు : విజయం సాధించిన ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు ఎంపీపీ పదవిని టీడీపీ సునాయాసంగా దక్కించుకుంది. మొత్తం 16 మంది ఎంపీటీసీలు వైసీపీకి చెందినవారే. ఎంపీపీ పదవి ఎస్టీలకు రిజర్వు చేయడంతో ఆ పార్టీకి చెందిన ఆమెను ఎంపీపీగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వైసీపీ నాయకులు ఎంపీటీసీలను పట్టించుకోలేదు. అంతేకాకుండా వైసీపీ మండల ఇన్చార్జిగా ఉన్న నాయకుడు ఎంపీపీని వేధింపులకు గురిచేయడంతో ఆమె మూడు నెలల క్రితం రాజీనామా చేశారు. శ్రీనివాస్ రెడ్డి మూడు నెలలు ఇన్చార్జిగా వ్యవహరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎంపీపీ ఎన్నిక తేదీని ప్రకటించింది. అయినా వైసీపీ నాయకులు పట్టించుకోలేదు. దీంతో టీడీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, మండల నాయకులతో కలిసి వ్యూహం పన్నారు. 9 మంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. పంగూరు ఎంపీటీసీగా ఉన్న ఆదిలక్ష్మి ఎంపీపీ గురువారం ఎన్నికయ్యారు. మొత్తం 16 మందిలో తొమ్మిది మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీపీగా ఆదిలక్ష్మి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆమెను అభినందించారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు నాగరాజు నాయుడు, సీనియర్ నాయకుడు ధనుంజయనాయుడు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఎంపీపీ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ జ్వరంపై అవగాహన

విశాలాంధ్ర - బంగారుపాలెం : జిల్లా వైద్య అధికారి సూచనలు మరియు తుంబాకుప్పం మెడికల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు, ముంగరామడుగు మరియు నాలాగాంపల్లి ఎంపీపీ స్కూళ్లలో గురువారం నాడు స్క్రబ్ టైఫస్ జ్వరంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మరియు స్థాని కులకు స్క్రబ్ టైఫస్ జ్వరం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నివారణ మార్గాల గురించి వివరించడం జరిగింది. స్క్రబ్ టైఫస్ వ్యాప్తివైద్య సిబ్బంది వివరిస్తూ... స్క్రబ్ టైఫస్ అనేది మైట్ అనే సూక్ష్మ కీటకం ద్వారా సంక్రమించే ఒక రకమైన బాక్టీరియల్ వ్యాధి అని తెలిపారు. ఈ మైట్లు ప్రధానంగా పందులు, ఆవులు వంటి పశువుల నుండి లేదా కలుపు మొక్కల మధ్య ఉండే బెండు పురుగులు వంటి వాటి నుండి మనుషులకు వ్యాపిస్తాయని వివరించారు. ఈ వ్యాధికి కారణం ఓరియెంటియా సుట్సుగాముషి అనే బాక్టీరియా అని పేర్కొన్నారు. నివారణ చర్యలు?నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ... జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి, వ్యాధి నిర్ధారణ కోసం ఎలీసా పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందం ఒక నినాదాన్ని ప్రస్తావించింది: "ప్రతి గ్రామంలో కేసులేని జిల్లా చేద్దాం". ఈ అవగాహన కార్యక్రమంలో కుసుమ టీచర్ మరియు తుంబాకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ అసిస్టెంట్ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు చిత్తూరు జిల్లా కార్యవర్గంలో

కార్వేటినగరం మండలానికి పెద్దపీట

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు విజయం విద్యాసంస్థలలో జరిగిన 79వ. జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా నాయకులను ఎన్నుకోవడం జరిగింది, ఈ ఎన్ని కల్లో కార్వేటినగరం మండ లానికి పెద్ద ఎత్తున జిల్లాస్థాయి పదవులు దక్కినట్లు రాష్ట్ర నాయకులు అరగొండ హేమచంద్ర రెడ్డి తన్నీరు యువరాజు సంయుక్తంగా తెలియజేశారు ఈ విషయంపై వారు మాట్లాడుతూ. చిత్తూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆటుకారు. చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నాగేంద్ర రాజు, లిజిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా. సర్దార్ జిల్లా కన్వీనర్గా .అమర్నాథ్ జిల్లా పబ్లిసిటీ కన్వీనర్గా వెంకటేశులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రట రీగా సుబ్రహ్మణ్యం పురుషోత్తం మహిళా విభాగంలో లిజిల్లా కౌన్సిల రీగా రీటా ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలియజేస్తూ, వీరి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు చిత్తూరు జిల్లా శాఖలో కార్వేటి నగరం మండల ఉపాధ్యాయులకు కీలకమైన పదవులు రావడం గర్వంగాను, మన నాయకత్వానికి దక్కిన గౌరవంగాను భావిస్తున్నట్లు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ అధ్యక్షులు శివశంకర్ ప్రధాన కార్యదర్శి ఎం సురేష్ ఆర్థిక కార్యదర్శి కార్తికేయలు తదితరులు ఉన్నారు.

ఘనంగా సుందరం ఫైనాన్స్ వార్షికోత్సవం

విశాలాంధ్ర -వడమాలపేట : సుందరం ఫైనాన్స్ తిరుపతి బ్రాంచ్ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుందరం ఫైనాన్స్ ఆంధ్రా ప్రాంత ఉపాధ్యక్షుడు, హెడ్ ఎస్. బాలసుబ్రహ్మణియన్ మాట్లాడుతూ 2000లో స్థాపించబడిన తిరుపతి బ్రాంచ్, తిరుపతిలో ఆర్థిక ప్రాప్యతను విస్తరించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. తరచుగా ప్రధాన ఆర్థిక వ్యవస్థకు అందని కస్టమర్లకు సేవలు అందించింది. చిన్న వ్యాపార యజమానులు, మొదటిసారి రుణగ్రహీతలు, స్వయం ఉపాధి నిపుణులు, రవాణా నిర్వాహకులు ఈ బ్రాంచ్‌లో విశ్వసనీయ ఆర్థిక భాగస్వామ్యాన్ని అందిస్తుందన్నారు.

సత్యవేడు మండల పరిషత్తు వైస్ఎంపీపీగా శరవన ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ పాలకవర్గం మొదటి వైస్ఎంపీపీగా పుదుకుప్పం గ్రామానికి చెందిన ఆంబాకం ఎంపీటీసీగా కొనసాగుతున్న శరవన ఎన్నికయ్యారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఎన్నికల కోసం సత్యవేడు ఆర్డబ్ల్యూఎస్ 2 డిఈ వెంకటరమణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఉదయం 11:30 గంటలకు ప్రత్యేక మండల సర్వసభ సమావేశం జరిగింది.ప్రస్తుతం పాలకవర్గంలో 14 మంది ఎంపీటీసీలుగాను ఎంపీపీ ప్రతిమతో సహా ఎంపీటీసీలు రెండవ వైస్ ఎంపీపీ వెంకటరత్నం, బాలయ్య, మోహన్ రెడ్డి,సురేంద్ర రెడ్డి,నాగమ్మ,ఇంద్రాణి, సుధాకర్,శరవన తదితర 9 మంది ఎంపీటీసీలు సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి హాజరైన వారందరూ వైఎస్ఆర్సిపి పార్టీకి చెందినవారు కావడంతో ఎంపీటీసీలు చేతులు ఎత్తడం ద్వార మొదటి వైస్ఎంపీపీగా శరవనను ఎన్నుకోవడం జరిగింది.ఈ మేరకు ఎన్నికల అధికారి వెంకటరమణ మధ్యాహ్నం ఒక గంట సమయంలో మొదటి వైస్ ఎంపీపీగా శరవన ఎన్నికైనట్టు అధికారికంగా ప్రకటించారు. తదనంతరం కొత్త వైస్ ఎంపీపీగా ఎన్నికైన శరవనతో పదవి ప్రమాణము చేయించారు.వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియలో పర్యవేక్షులుగా ఎంపీడీవో చంద్రశేఖర్,పరిపాలన అధికారి త్రివిక్రమ రావు వ్యవహరించారు.కాగా వైస్ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియకు స్థానిక ఎస్సై రామస్వామి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ శరవనకు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఘన సన్మానం చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రఘుపతి రెడ్డి,ఏవీఎం బాలాజీ రెడ్డి,బెల్ట్ రమేష్,బుజ్జి రెడ్డి,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యు రాలు మస్తానమ్మ,పునీత్ కుమార్,రాబర్ట్,ఎంపీ రవి,కనకరాజు, ఎంపీటీసీలు వెంకటరత్నం,బాలయ్యమోహన్ రెడ్డి,సురేంద్రరెడ్డి, నాగమ్మ, ఇంద్రాణి,సుధాకర్ తదితరులు వైస్ ఎంపీపీ శరవనకు పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించారు.

బైరెడ్డిపల్లి ఎస్సైగా చందన ప్రియ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డి పల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్గా కే.బి. చందన ప్రియ రావడం జరిగినది. ఇంతకుముందు ట్రైని ఎస్సైగా ఉన్నటువంటి జయశ్రీ ట్రాన్స్ఫర్ అయ్యి వెళ్లడంతో చిత్తూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఈమెను బైరెడ్డిపల్లి మండలానికి నియమిం చడం జరిగినది. జిల్లాలోనే రెవెన్యూ సమస్యలతో తలమునకుల వుతున్న రైతుల సమస్యలను తీర్చే కోణంలో కసరత్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇకపై డిసిసి బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణాలు: చైర్మన్

విశాలాంధ్ర - వి.కోట: ఇక పై మండల కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డిసిసి) లో బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ నారాయణ స్వామి తెలిపారు. గత పదిహేను సంవత్సరాల క్రితం నుండి డిసిసి బ్యాంకులో బంగారం పై రుణాలను ఇచ్చేవారు కాదని ఐతే కూటమి ప్రభుత్వం లో రైతులు, వ్యాపారస్తుల ఆర్థిక వెసులు బాటు బాటుకోసం కేవలం 85 పైసలకే బంగారం పై రుణాలు ఇస్తున్నామన్నారు. అలాగే బంగారం పై రుణాలకోసం బ్యాంకు లో ఖాతా తప్పనిసరి కాదని బ్యాంకులో అకౌంటు ఉన్నా లేకున్నా ఆధార్ కార్డు ఉంటే చాలని తద్వారా రుణం మంజూరు చేస్తారని పేర్కొన్న ఆయన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు. ఇందులో భాగంగా గురువారం నుండి బ్యాంకులో రుణాలకు సేవలు ప్రారంభించి బంగారు నగలపై రుణం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

కాపువీధి గుర్మమ్మ, ఏనుగుల వాసు నాయుడు కర్మక్రియలకు

- హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం చంద్రగిరికి చెందిన కాపువీధి గుర్మమ్మ, నాగయ్యగారి పల్లెకు చెందిన ఏనుగుల వాసు నాయుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే పులివర్తి నాని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, చంద్రగిరి మార్కెట్ యాడ్ చైర్మన్ గౌస్ బాషా, నరసింగాపురం సింగిల్ బండి అధ్యక్షులు రాజులు వినోద్ కుమార్ రెడ్డి, టిడిపి చంద్రగిరి పట్టణ అధ్యక్షులు ధనంజయ రెడ్డి, యూనిట్ ఇన్చార్జ్ ఆధూరి నాగరాజ నాయుడు, దొమ్మలపాటి సతీష్ కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఆత్మ బిటిఎం చిత్తూరు ఆధ్వర్యంలో వరి, వేరుశనగ, చెరకు ,మిరప పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం(డాట్ సెంటర్), చిత్తూరు కో- ఆర్డినేటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. రామకృష్ణారావు, ఆత్మ డి.పి .డి. రామాం జనే యులు, పట్టు శాఖ సంయుక్త సంచాలకులు పద్మ, ఏ .డి గీత, బి.టి.ఎం చిత్తూరు దేవేంద్ర, మండల వ్యవసాయ అధికారి భవాని, ఢిల్లీ ప్రసాద్, రైతు సేవా కేంద్రం వి.ఎ.ఎ కవిత మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎ. రామకృష్ణారావు మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో రసాయనక ఎరువులు విచక్షణ రహితంగా వేస్తున్నారని అందు వలన సారవంతంగా ఉన్న భూములు కూడా నిస్సారమైపోతు న్నాయని విచారం వ్యక్తం చేశారు. రైతులు వేసవికాలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపి వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. జీవన ఎరువులు వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు, (అజోస్ ఫైరిల్లమ్, అజటో బాక్టర్., రైజోబియం, పి.ఎస్.బి., కె ఎస్. బి., మరియు పచ్చి రొట్టె పంటలు (జనుము, జీలుగ, పిల్లి పెసర,అలసంద వంటి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన పురుగు మందులను పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు . ఆత్మ డి.పి.డి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటలు, పండ్ల తోటలు , సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. పట్టు శాఖ, సంయుక్త సంచాలకులు, పద్మ మాట్లాడుతూ మల్బరీ సాగు,పట్టుపురుగుల పెంపకం గురించి మరియు పట్టు శాఖ ద్వారా అమలు చేస్తున్నటువంటి పథకాలను గురించి వివరించారు. వ్యవసాయ అధికారి జీ.డి నెల్లూరు, ఢిల్లీ ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీ.ఎం. కిసాన్, ఈ పంట నమోదు బుకింగు మరియు వ్యవ సాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరిం చారు. దేవేంద్ర, ఆత్మ బిటిఎం చిత్తూరు, మాట్లాడుతూ ఆత్మ చిత్తూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి వివరంగా తెలియ జేశారు. కార్యక్రమం తర్వాత వరి పంట మరియు అరటి తోటలను సందర్శన చేసి పురుగులు మరియు తెగుళ్ల నివారణ గురించి డా. రామకృష్ణారావు రైతులకు తెలియజేశారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే83 31047811,9866021755నంబర్లకుఫోన్‌చేసితెలుసుకోవచ్చన్నారు.

నేడు శ్రీకాళహస్తిలో ప్రజా దర్బార్



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని... వెంటనే సంబం ధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపడం లక్ష్యంగా ఈ దర్బార్‌ను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రజల వద్దకు అధి,కారులు, ప్రజా ప్రతినిధులు చేరే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని పేర్కొన్నారు.

'అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర'ను విజయవంతం చేయండి

-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా... రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో బీజేపీ చేపడుతున్న అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర'ను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఈ నెల 14వ తేదీన సాయంత్రం 3గంటలకు రేణిగుంట మండలంలో మల్రిగుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద జరిగే విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కోలా గోవర్ధన్, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, కన్నా వెంకటేశ్వర్లు, కుప్ప ప్రసాద్, యుగంధర్, గోవర్ధన్, శ్రీపురం సుధాకర్, సీనియర్ నేతలు చిలకా రంగయ్య, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, తానికొండ్ల భరత్, రామ్ ఉమా సింగ్, చెందు, రవి తేజ, తులసి, ఇత్తడి మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్లకు ఎమ్మెల్యే నియామక పత్రాలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ఐసిడిఎస్ పరిధిలో ఇటీవల నూతనంగా ఎంపికైన పలువురు అంగన్వాడీ కార్యకర్త,హెల్పర్లకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియామక పత్రాలను అందించారు. గురువారం సత్యవేడు ఐసిడిఎస్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అంగన్వాడీ కార్యకర్త ఒకరికి, నలుగురు హెల్పర్లకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో వరదయ్యపాలెం ఇంద్రనగర్ అంగన్వాడి కేంద్ర కార్యకర్త ప్రవళిక,హెల్పర్లకు సంబంధించి వరద య్యపాలెం మండలం తొండంబట్టు అంగన్వాడీ కేంద్రం స్వప్న, పాం డూరు అంగన్వాడి కేంద్రం మునీశ్వరి, వరదయ్యపాలెం హరిజనవాడ హెల్పర్ దిల్పి,సత్యవేడు మండలం పాల గుంట అంగన్వాడీ కేంద్రం మునిదివ్య తదితరులు ఉన్నట్టు ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు.తదనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం కేటాయించిన మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య.

విశాలాంధ్ర -చిత్తూరు: మద్యానికి బానిసైన యువకుడు కుటుంబ సభ్యులు మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య చేసు కున్న సంఘటన గురువారం యాదమరి మండలంలో చోటుచే సుకుంది. యాదమరి మండలం పాచిగుంటకు చెందిన రాజేష్ మద్యం సేవించాలని అందుకుగాను కొంత డబ్బులు కావాలని కుటుంబ సభ్యులను అడిగాడు. దీనికి అతని కుటుంబ సభ్యులు నిరాకరిం చడంతో మనస్థాపానికి లోనైనా రాజేష్ పురుగుల మందు తాగి అప స్మార్క స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి ఆసుపత్రి తరలిం చారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ భవనాల అభివృద్ధి కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - గంగవరం : పలమనేరు నియోజకవర్గ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ ,బి.ఆర్ అంబేద్కర్ భవనాల అభివృద్ధి నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీనివాసులు, రవికుమార్ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా గురువారం మండలంలోని అంబేద్కర్ భవనం నందు డి.వి .మునిరత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసులు, రవికుమార్, రెడ్డప్ప, ఓబుల రాజు మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వం స్థలముతో పాటు నిధులు కేటాయించి భవనం నిర్మించారని తెలిపారు. ఉన్న ఖాళీ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేశారన్నారు. ఆ విషయాన్ని గమనించిన పలమనేర్, గంగవరం మండలంలోని దళిత, బహుజన నాయకులు అడ్డుపడి ఆక్రమ దారుల నుండి స్థలాన్ని రక్షించాలని మండల తహసిల్దార్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ భవనానికి కాంపౌండ్ గోడ లేకపోవడంతో ఆ స్థలంలో స్థానికంగా ఉన్న వ్యక్తులు రాత్రి వేళ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. అనంతరం అభివృద్ధి కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులు, ఎం .శ్రీనివాసులు, కార్యదర్శి, టి. రవికుమార్, కోశాధికారి రెడ్డి ప్రసాద్, ఉపాధ్యక్షులు డి.వి .మునిరత్నం, ఈశ్వర్, పాదం సుబ్రహ్మణ్యం, వేలాయుధం ,సహాయ కార్యదర్శులు శివాడి గోవిందు, కత్తి శీను, టీ .మణి, అనిల్, రమేష్, మోహన్ బాబు, కోఆర్డినేటర్లుగా ఆర్, రెడ్డప్ప, ఓబుల్ రాజులను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఇకమీదట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ భవనాలు ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ పథకాన్ని ప్రారంబించిన పూతలపట్టు శాసనసభ్యులు

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలంతవణంపల్లి మండలం,నల్లశెట్టిపల్లి గ్రామపంచాయతీలో పేదరిక నిర్మూలన సంస్థ సిఈఆర్పపి/డిఆర్ డిఎ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్(సిఎస్)ద్వారా చేపల పెంపకం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో మూడు పంటల దిగుబడులు చేసే అవకాశం ఈ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ ద్వారా మీకు లభిస్తుంది. 10% భూమి మాత్రమే ఒక ఎకరం భూమిలో ఈ పద్దతిలో ఉపయోగించబడుతుంది. మిగిలిన 90% భూమిలో వ్యవసాయం చేసుకోవచ్చు.ప్రస్తుతం ఉన్న వనరులను వినియోగించుకోవడం వల్ల ఒక రైతు వారి ప్రస్తుత సంపాదన నుండి అనేక ప్రయోజనాలు పొందవచ్చు. కావున ఈ పథకాని ప్రతి రైతు ఉపయోగించుకోవాలిని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి,ఐరాల మండల అధ్యక్షులు,వెంకటేష్ చౌదరి,హరిబాబు నాయుడు,ఎయంసిచైర్మన్ భాస్కర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జీ యంఆర్ మోహన్ నాయుడు,తవణంపల్లి మాజీ అధ్యక్షులు దిలీప్ నాయుడు,సునీల్ చౌదరి, ప్రధానకార్యదర్శి గాంధీ,యువ నాయకులు కిరణ్ చౌదరి,గోపి యాదవ్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

నేడే హజరత్ సయ్యద్ సర్దార్ ఆవులియా జలాలి గంధోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద వెలసిన హజరత్ సయ్యద్ సర్దార్ ఆవులియ జలాలి వారి గందోత్సవం శుక్రవారం రాత్రి 8 గంటలకు పూర్వీధుల్లో ఫకీర్లు వేషధారణలో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం రాత్రి దర్గా వద్ద గొప్ప పాట కచేరి రేడియో టీవీ సింగర్ షెహజాదా పార్టీ, అఫ్రిన్ సుల్తానా రేడియో టీవీ సింగర్ నాగపూర్ నాగపూర్ వారి ఆధ్వర్యంలో గొప్ప పాట కచేరి నిర్వహించడం జరుగుతుందని. హిందూ ముస్లిం సోదరులు హాజరై విజయవంతం చేయాలని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

కాణిపాకంలో శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతల పట్టు నియోజకవర్గ ఐరాల మండలం , శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గురువారం ఉదయం వినాయక స్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు .ఆలయ అర్చకులు అగ్ని హెూమం వేసి పూజలు నిర్వహించారు. వినాయక స్వామికి సంబంధించిన వేదమంత్రాలు చదివి భక్తులను ఆకట్టుకునే విధంగా కళ్యాణోత్సవం చేశారు. భక్తులు ఆచార ప్రకారము వినాయక స్వామికి కల్యాణోత్సవం జరిపిస్తే తమ కుటుంబం బాగుంటుందని ఉద్దేశం పెళ్లి గాని పిల్లలకు ఏమైనా దోషాలు ఉంటే తెలుగుపోయి పెళ్లి జరుగుతుందని కళ్యాణ ఉత్సవం జరిపించుకుంటారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు బాబు స్వామి వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరి రామును కలిసిన పసుపులేటి నవీన్‌కుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామును గురువారం విజయవాడలో శ్రీకాళహస్తి జనసేన నాయకులు పసుపులేటి నవీన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, పార్టీలో చేరికలు, క్రియాశీలక సభ్యత్వ నమోదు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తాళ్లూరి రాము మాట్లాడుతూ త్వరలో శ్రీకాళహస్తికి చీఫ్ టీమ్ రానున్నదని, స్థానిక సమస్యలు, లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు సంబంధించిన గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ సిద్ధం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో జిల్లాలో పార్టీ ఆఫీసు ఏర్పాటు చేసే దిశగా పార్టీ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, అందుకు సంబంధించి సమగ్రమైన నివేదిక ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు పిడుగు హరిప్రసాద్, అలాగే రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కేకేను పసుపులేటి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకుని వివిధ అంశాలపై సమావేశమయ్యారు. నవీన్‌కుమార్ మాట్లాడుతూ తాళ్లూరి రాముతో నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలను చర్చించానని తెలిపారు. డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

మండలపరిషత్ సర్వసభ్యసమావేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు మండలప్రజాపరిషత్సాదారణ సర్వసభ్యసమావేశం డిసెంబర్ 18వ తేదీ గురువారం, యంపిపి తుపాకుల వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని యంపిడివో మల్లారపు గోపి, గురువారం తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటిసి సభ్యులు మన్నెం శ్రీనివాసులు, యంపిటిసి సభ్యులు మరియు అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లను ఆహ్వానించడం జరిగింది. అన్ని ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష ఉంటుంది. అన్ని శాఖల అధికారులు హాజరుకానున్నారు.

ఏయంసి డైరెక్టర్‌కు పితృవియోగం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని చింతవరం గ్రామానికి చెందిన గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మేకల కిషోర్ తండ్రి మేకల సుబ్బయ్య బుధవారం స్వర్గస్థులయ్యారు. గురువారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు.

కార్వేటినగరం ఎస్సైగా తేజస్విని

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినరు సబ్ ఇన్స్పెక్టర్గా తేజస్విని గురువారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ నుంచి ఆమె బదిలీపై కార్వేటినగరంకు వచ్చారు. ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తామన్నారు. అనంతరం ఎస్సై ను స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

రొంపిచెర్ల ఎస్ఐగా మధుసూదన్

విశాలాంధ్ర - రొంపిచెర్ల: రొంపిచెర్ల ఎస్ఐగా కే మధుసూదన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ సుబ్బారెడ్డిని చిత్తూరు సిసిఎస్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. దీంతో కల్లూరులో సిఎస్ గా పనిచేస్తున్న మధుసూదన్ ను రొంపిచెర్ల లకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు న్యాయం కోసం నేరుగా పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించవచ్చునన్నారు. మధ్యవర్తులను ఎవరు ఆశ్రయించవద్దన్నారు. న్యాయం అందరికీ సమానమేన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు .గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రజా సేవే జీవిత పరమార్థం: షణ్ముఖ ప్రియా

- రాజ్ వృద్ధాశ్రమానికి దుప్పట్లు వితరణ

- షణ్ముఖ ప్రియ పై వెల్లువెత్తిన అభినందనలు

విశాలాంధ్ర -ఎర్రవారిపాలెం : ప్రజాసేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందని ఎర్రవారిపాలెం మండలానికి చెందిన షణ్ముఖ ప్రియా అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లులో రాస్ సంస్థ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి దుప్పట్లను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా షణ్ముఖ ప్రియా మాట్లాడుతూ బస్టాండు, హాస్పిటల్ వంటి తదితర ప్రాంతాలలో నిరాశ్రి యులు గా ఉంటూ చలికి తట్టుకోలేక పోతున్న వృద్ధులు అక్కడక్కడ తన కంట పడడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.ఎలాగైనా వారికి సహాయం చేయాలనే తపన వంటి ప్రేరణ తనకు స్ఫూర్తిని కలిగించిందని అన్నారు. తన వంతు సహాయంగా వృద్ధాశ్రమంలో 30 మందికి పైగా ఉన్న వృద్ధులకు ఒక్కొక్కరికి ఒక్కొక్కటి రగ్గులు వంటి దుప్పట్లను పంచిపెట్టామన్నారు. దేవుడిచ్చిన కృపను బట్టి ఆశ్రమ నివాసులకు తన వంతు వారికీ సహాయం చేయడం తనకేంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. వృద్ధులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. రాస్ సూపర్డెంట్ లక్ష్మీపతి నాయుడు మాట్లాడుతూ ఎంతోమంది దాతల సహకారంతో అందిస్తున్న సహాయార్థం ఆశ్రమ నివాసులకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్నదని అన్నారు. నేడు షణ్ముఖప్రియ అందించిన సహాయం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ షణ్ముఖప్రియ అందించిన గోరంత సహాయం ఆశ్రమ నివాసులకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. షణ్ముఖ ప్రియ దాతృత్వాన్ని కొనియాడుతూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.సుధాకర్ మాట్లాడుతూ సణ్ముఖ ప్రియ అందించిన సహాయం పలువురికి స్ఫూర్తి నిచ్చిందన్నారు. సణ్ముఖ ప్రియ వంటి దాతలు మరింత మంది వచ్చి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అమర్నాథ్ భాస్కర్ సుధాకర్ హరి తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా దారిని తవ్వేశారు

చర్యలకై తహసీల్దార్, సిఐలకు ఫిర్యాదు: ఎంపీపీ

విశాలాంధ్ర - వి.కోట: రైతుల పొలాలకు వెళ్లే దారిని కూటమి నాయకులు జేసిబీ ల సాయంతో తవ్వేశారని వారిపై చర్యలకై మండల తహశీల్దారుతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, ఎంపీపీ యువరాజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చింతమాకులపల్లి పంచాయతీ కాంచిమిట్ల పల్లి గ్రామ సమీపంలో గత 6 సంవత్సరాల క్రితం దాదాపు పదిమంది రైతుల పొలాలకు వెళ్లే దారిని ఎంపీపీ యువరాజ్ తన సొంత ఖర్చులతో నిర్మించారన్నారు. దారి మొత్తం 2500 మీటర్లు కాగా రోడ్డులోవంక పరంబోకు స్థలం1000 మీటర్లు , అలాగే సొంత పట్టాదారుల స్థలం 1500 మీటర్లు దారి పొలాలకు వెళుతుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే టీడీపీ కార్యకర్తలతో స్థానిక వ్యక్తి జేసిబీ తో దారిని తవ్వేశారన్నారు. ఈ దారి లో సుమారు పది మంది రైతులు తమ పొలాలకు నిత్యం వెళుతుంటారని ఐతే రైతులు వెళ్లే మార్గాన్ని జెసిబి యంత్రంతో తవ్వేయడంతో దారి సమస్య ఏర్పడిందని గ్రామంలోని చుట్టు పక్కల పొలాల రైతులంతా కలిసి ఎంపీపీ విషయం తెలుపడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీ లించినట్లు తెలిపారు. అనంతరం దారి తవ్వేయడంతో రైతులకు కలుగుతున్న అసౌక ర్యంపై పోలీసులకు,ఎమ్మార్వోలకు ఫిర్యాదుచేసి రైతులకున్యాయంచేయాలనికోరినట్లు తెలిపారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి డివిజన్ వెంకటగిరి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సౌభాగ్య లక్ష్మి గారు మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేను ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందపచ్చని తెలియచేశారు. వెంకటగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి అనసూయ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకో వాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో జిల్లా వరలకేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికా రులు, సిబ్బంది మరియు వెంకటగిరి మండల వ్యవసాయ అధి. కారి శ్రీమతి సుజాత గారు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

డి.ఉప్పరపల్లిలో పర్యటించిన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- దక్కలి : మండలంలోని డి.ఉప్పరపల్లి సోసైటీ మాజీ అధ్యక్షుడు ఆరికట్ల శ్రీరాములు నాయుడు కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. ఇటీ వల ఆయన తండ్రి ఆరికట్ల రమణయ్య నాయుడు మృతి చెందడంతో, గ్రామంలో జరిగిన కర్మకాండలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. కుటుంబ సభ్యులను ఓదారు స్తూ ధైర్యం చెప్పారు.మాజీ సర్పంచ్ వెంకటసుబ్బా నాయుడు అనారోగ్యంతో ఉన్నా అతనిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాలాయపల్లి మండలం వాక్యాం గ్రామం ఇటీవల మృతి చెందిన టీడీపీ నాయకుడు నర్రావుల బాబు నాయుడు కుటుం బాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీఐకి సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం ఏడుగంగ మ్మల జాతర జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. దీంతో గురువారం 1వ పట్టణ సీఐ ప్రకాష్‌ను భేరివారి గంగమ్మ కమిటీ సభ్యులు నాగమల్లి దుర్గాప్రసాద్, వజ్రం కిషోర్, వినయ్‌కుమార్, చందు కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఆయన విదినిర్వహణను ప్రశంసించారు.

ఏడాదికే ఇద్దరు తహసీల్దార్లు బదిలీ

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : కూటమి పాలనలో అధికారులను బదిలీ చేయడం ఫ్యాషన్‌గా మారింది. ఏ అధికారి ఎన్ని రోజులు ఉంటాడో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా అధికా రులు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీకాళహస్తి తహసీల్దారుగా లక్ష్మీ నారాయణను నియమించారు. ఆయన ఆరు నెలలు పని చేశారో లేదో... ఆయన స్థానంలో జనార్ధనరాజును తహసీల్దారుగా నియ మించారు. ఇక్కడే కొన్ని రోజులు డిప్యూటీ తహసీల్దారు రూప్ చంద్ ఇన్ ఛార్జి తహసీల్దారుగా వ్యవహరించారు. తహసీల్దార్లను తరచూ బదిలీ చేస్తుండటం వలన శ్రీకాళహస్తి మండలంలో భూ సమస్యలు పేరుకు పోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న అతి పెద్ద మండలాల్లో శ్రీకాళహస్తి ఒకటి. ఈ మండలంలో 46 పంచా యతీలు ఉన్నాయి. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నందున భూముల ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. ఈ నేపథ్యంలోనే భూముల ఆక్రమణ జరుగుతోంది. ప్రతి పంచాయతీలో భూ వివాదాలు ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కరించాలంటే తహసీల్దార్లు అందుబాటులో ఉండాలి. తహసీ ల్దార్లు బాధ్యతలు చేపట్టిన నెలల వ్యవధిలోనే బదిలీ అవుతు న్నారు. ఈ కారణంగా పాలనాపరంగా వీరు నిర్ణయాలు తీసుకో వడానికి అవకాశం ఉండటం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే పీజీఆర్ఎస్ సమస్యలు కూడా పేరుకు పోతున్నాయి. కొత్త అధికారులు వచ్చినపుడు ప్రజలు మళ్లీ మొదటి నుంచి తమ సమస్యలు వివరించాల్సి వస్తోంది. మండలంలో ఎంతో కీలకమైన తహసీల్దార్లను ఎందుకు ఇలా బదిలీ చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారులు ఇకనైనా ఆలోచించి నియమించిన తహసీల్దార్లకు కొంత వ్యవధి ఇచ్చే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అయ్యప్ప స్వామి పూజకు విచ్చేసిన ఎమ్మెల్సీ, ఆర్టీసీ వైస్ చైర్మన్‌లు

విశాలాంధ్ర - రామకుప్పం : అయ్యప్ప స్వామి పూజకు విచ్చేసిన ప్రభుత్వ విప్ ,ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ కి చెందిన నక్క బాలేపల్లి గ్రామంలో గురువారం తెలుగు దేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడి పూజకు విచ్చేశారు పూజ అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ చాలా నిష్ట తో ఉండాలని పడి పూజ లో పాల్గొనేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అయ్యప్ప స్వామి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, సింగల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, సుబ్రి, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు

నిరాశ్రయులకు డా. కిషోర్ రత్నం పాఠశాల వారి చేయూత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలో డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాలలో ప్రతి ఏడాది నిర్వహించే 'హ్యాండ్స్ టూ హ్యాపీనెస్' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం మరియు మెప్మ వారి పట్టణ నిరాశ్రయులు వసతిగృహం నిర్వహిస్తున్న యువతరం సేవా సమితి వారికి నిత్యవసరాలు వస్తువులను అందజేయడం జరిగింది. యువతరం సేవా సమితికి గురువారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి బియ్యం, గోధుమపిండి, పప్పు ధాన్యాలు సబ్బులు మొదలైన నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు. నిరాశ్రయులకు చేయూతగా విద్యార్థులు తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల యుటిఎఫ్ అధ్యక్షుడిగా హరినాథ్ రెడ్డప్ప

విశాలాంధ్ర - కల్లూరు: మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా హరినాథ్ రెడ్డప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ మహేంద్ర తెలిపారు. ప్రధాన కార్యద ర్శిగా జవహర్ అలీ, కోశాధికారిగా రఫీని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం పనిచేస్తుందని వారు అన్నారు.

ఎపిఎస్పిడిసిఎల్‌లో 25 మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో 25మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ పరిధిలోని వివిధ సర్కిల్స్ లో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, అనధికారికంగా పనులను చేపట్టడం, విధి నిర్వహణలో అలసత్వం, ఎసిబి కేసులు, నిబంధనలను పాటించకపోవడం తదితర అంశాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు-5, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/అసిస్టెంట్ ఇంజనీర్-13, జూనియర్ ఇంజనీర్-1, లైన్ ఇన్స్పెక్టర్-1, లైన్ మ్యాన్-1, అసిస్టెంట్ లైన్ మెన్- 2. ఎనర్జీ అసిస్టెంట్-1లపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. తిరుపతి సర్కిల్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ సీనియారిటీని పాటించకుండా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, ట్రాన్స్ ఫార్మర్లను జారీ చేయడంతో పి. ఉత్తన్నకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి సర్కిల్ లో విధులు నిర్వహిస్తూ గోశాల, నీటి సరఫరా ప్లాంట్లకు అనధికారికంగా విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. వసంతయ్యకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల చేయడం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు / అసిస్టెంట్ ఇంజనీర్లు వివిఎస్ గిరి, ఎస్. మెహబూబ్ బాషా, లైన్ ఇన్స్పెక్టర్ టి.డి. లక్ష్మీపతి, లైన్ మ్యాన్ ఎన్. రాధాకృష్ణ, అసిస్టెంట్ లైన్ మ్యాన్ బి. దామోదరం, ఎనర్జీ అసిస్టెంట్ కె. లోకేష్ లకు ఒక్కో ఇంక్రిమెంటును (క్యుములేటివ్) నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి సర్కిల్లో విధులు నిర్వహిస్తూ సంస్థ నిబంధనలను పాటించకుండా ఉన్నత విద్యను అభ్యసించిన అంశంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సి. రవిచంద్రబాబు, ఎం. మోహన్ రావు, బి. వెంకటరమణ, వై. బాలగున్నయ్యలకు, కర్నూలు సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, లైన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అసిస్టెంట్ ఇంజనీర్లు వై. గర్జప్ప, ఎన్. మద్దిలేటిలకు ఒక ఇంక్రిమెంటును (వితౌట్ క్యుములేటివ్) ఎందుకు నిలుపుదల చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసును జారీ చేశారు. తిరుపతి సర్కిల్‌లో విధులు నిర్వహిస్తూ అనధికారికంగా లైన్ను మార్చడం, విద్యుత్ పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణ అంశంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.ఎస్. ప్రసాద్, అసిస్టెంట్ లైన్ మ్యాన్ జి. సాంబశివలకు 3 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) ఎందుకు నిలుపుదల చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసును జారీ చేశారు. కర్నూలు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తూ అనధికారికంగా విధులకు గైర్హాజరైన డి.ఖాజావలికి షోకాజ్ నోటీసును జారీ చేశారు. నెల్లూరు సర్కిల్ లో ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శివశంకరయ్యకు, కర్నూలు సర్కిల్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. విశ్వశాంతి స్వరూప్ ఉన్నతాధికారుల ఆదేశాలను ప్రశ్నిస్తూ సమాజిక మాధ్యమం లో సందేశాలను పెట్టినందుకు, నెల్లూరు సర్కిల్ లోని డిస్ట్రిక్ట్ స్టోర్స్, గూడూరులో విద్యుత్ పరికరాల సంఖ్యను తప్పుగా నమోదు చేయడం అంశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. శంకరయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ బి. మల్లికార్జునలకు, తిరుపతి సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్. చలపతిపై వ్యవసాయ విద్యుత్ సర్వీసులను జారీ చేయడంలో అవినీతి ఆరోపణలపై ఆర్టికల్స్ ఆఫ్ చార్జ్ ను జారీ చేశారు. నెల్లూరు సర్కిల్ లో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న వి. వెంకటేశ్వర్లుపై వచ్చిన అవినీతి ఆరోపణలు, గ్రానైట్ ఫ్యాక్టరీకి అనధికారికంగా సర్వీసును మంజూరు చేయడం, తన భార్య పేరుతోవున్న విద్యుత్ సర్వీసుపై బకాయిలు వున్నప్పటికీ సర్వీసును రద్దు చేయడం, విధులకు గైర్హాజరైన వాచ్ మ్యాన్ కు అటెండెన్స్ ఇవ్వడం అంశాలపై విచారణ అధికారిని నియమిస్తూ ఉత్తర్వును జారీ చేశారు. కడప సర్కిల్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన ఎన్. రాజశేఖర్ రెడ్డి కోర్టు కేసుకు సంబంధించిన అప్పీల్ ను సకాలంలో ఫైల్ చేయకపోవడంతో దీనిపై వివరణను సమర్పించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. నెల్లూరు సర్కిల్‌లో ట్రైనింగ్ సెంటర్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ అనధికారిక కార్యక్రమాలను నిర్వహించారనే అభియోగంపై కె.హంజా నవాజ్‌ఖాన్‌పై నివేదికను సమర్పించాల్సిందిగా నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అంతేకాకుండా క్రమశిక్షణా చర్యలపై మరో ముగ్గురు ఉద్యోగుల అప్పీళ్లను తిరస్కరించారు. విచారణ పూర్తయిన అనంతరం తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నారు.

డిఈఓ రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా విద్యాశాఖ అధికారిగా రాజేంద్రప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా బుక్కపట్నం డైట్ కాలేజీ సీనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను చిత్తూరు జిల్లా డీఈవోగా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన గురువారం చిత్తూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన కొనసాగి విధంగా కృషి చేస్తానని. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తన వంతు చర్యలు చేపడతానని తెలిపారు. ఇదివరకు డీఈవోగా ఉన్న వరలక్ష్మి కార్వేటినగరం డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ గా బదిలీపై వెళ్లారు.

అంగన్‌వాడీ సిబ్బందికి 5జీ మొబైల్స్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా మహిళా శిశు సంక్షేమ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి అంగన్‌వాడీ సిబ్బందికి నూతన శాంసంగ్ 5జీ మొబైల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ గురువారం పంపిణీ చేశారు. జిల్లా కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో 2,492 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 97 మంది సూపర్‌వైజర్లు, 12 మంది బ్లాక్ కోఆర్డినేటర్లకు మొబైల్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., చిన్నారులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లుల వివరాల నమోదు, పౌష్టికాహార పంపిణీ, సంక్షేమ పథకాల అమలులో ఈ మొబైల్స్ సాంకేతికంగా సహకరిస్తాయని చెప్పారు. ప్రతి మొబైల్ ధర రూ.14 వేలు కాగా, మొత్తం 2,601 మొబైల్స్ కోసం రూ.3.64 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి, నోడల్ ఆఫీసర్ వాసంతి, రేణిగుంట సిడిపిఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి వారి భజన మందిరం కుంభాభిషేకం

పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంఐరాల మండలం, 45. కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి వారి భజన మందిరం కుంభాభిషేకం ఈకార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన లిపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం గ్రామస్తులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కలికిరిమురళి మోహన్, ఈ కార్యక్రమంలో ఐరాల, తవణంపల్లి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, వెంకటేష్ చౌదరి,దరణిప్రసాద్,కాణిపాకం ఆలయం బోర్డ్ చైర్మన్ మణినాయుడు, చైర్మన్ భాస్కర్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరినాయుడు, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి జి.గోపి, పూతలపట్టు సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం, నాయకులు మధుసూదన్ నాయుడు, సొప్ప నాని, సొప్ప గణపతి, హేమాద్రి నాయుడు, కొత్తపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు ఆధారంగా పంటలు ఎంపిక

విశాలాంధ్ర-దక్కిలి: రైతులు భూసార పరీక్షలు ఆధారంగా పంటలు ఎంపిక చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవ సాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష ఆధ్వర్యం లో గురువారం మండల కేంద్రంలో వున్న రైతు బరోసా కేంద్రంలో భూసార పరీక్షపై రైతులకు అవ గాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లా డుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు పంటలుసాగు చేసేందుకు ఖర్చు తగ్గుతుందన్నారు. భూసార పరీక్షలు ఆధారంగా పంటలు ఎన్నుకోవాలని తెలిపారు. దీంతో చిదిపిడతలు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి శిరీష మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవా లన్నారు. పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యంగా ఉంటుందన్నా రు.ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపించి వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం, యాజమాన్య పద్ధతులను చేపట్టా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

విశాలాంధ్ర-పలమనేరు: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయు లకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని యూ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి. రమణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆయన ఆధ్వర్యంలో యుటిఎఫ్ సంఘం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో జివి రమణ మాట్లాడుతూ, "సర్వీసులో ఉన్న టీచర్లు అందరూ రెండు సంవత్సరాలలోపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) తప్పని సరిగా పాస్ కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1 గౌరవ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే సదరు తీర్పు ప్రాస్పెక్టివ్ గా కాకుండా రెట్రాస్పెక్టివ్ గా వర్తించే విధంగా యున్నందున 2011కు ముందు రిక్రూట్ అయిన వారికి కూడా వర్తిస్తున్న కారణంగా మన రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పాస్ కావలసి వస్తుందని అంచనా. దీనిపట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని చేసిన మా ప్రాతినిధ్యం మేరకు గౌరవ విద్యాశాఖ మంత్రి గారు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం కార్యాలయ పరిపాలనాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా నాయకులు ప్రకాష్,కృష్ణమూర్తి, బాబు, ప్రసన్నకుమార్, డివిజన్ నాయకులు రామ్మోహన్, హరిప్రసాద్, సాలెహ, ఆరిఫ్, మునిరాజా, రాజేష్ రెడ్డి, చెన్నకేశవులు, పాపయ్య, మురళీకృష్ణ, సుబ్రమణ్యం, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి

విశాలాంధ్ర-తడ: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని గురువారం సాయంత్రం శ్రీకాళహస్తి రోడ్డు కూడలి నందు వాహనదారులను నేరుగా సమీక్షించి హెల్మెట్ వాడకం ద్వారా కలిగే లాభాలను వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతుండటం తో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ సూచనల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కొండప్ప నాయుడు పేర్కొన్నారు. హెల్మెట్లు ధరించడం వల్ల తల మరియు మెడ ప్రాంతాలకు రక్షణ కవచంగా పనిచేస్తుందని ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులకు సూచించారు. హెల్మెట్లు ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీవ్ర గాయాలను తగ్గించి ప్రాణాలను కాపాడే అత్యంత ముఖ్యమైన సాధనంగా హెల్మెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేని వాహనదారులకే ప్రాణ నష్టం ఎక్కువగా వుందని అందుచేత తలకు రక్షణకవచ మైన హెల్మెట్ ను ప్రతి ఒక్కరూ వాడాలని వాహనదారులను కోరారు. వాహనదారులు నిర్లక్ష్యం చేయకుండా తమ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ వాహనదారులు నిర్లక్ష్యంధోరణిని అవలంభిస్తున్నారని ఇకపై ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు.

రబీకి సమగ్రంగా యూరియా సరఫరా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా రబీ 2025-26 సీజన్ కోసం అవసరమైన 62,000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ ప్రణాళిక పూర్తిగా సిద్ధంగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1నాటికి ప్రారంభ నిల్వ 5,014 టన్నులుగా ఉండగా, అక్టోబర్, డిసెంబర్ మధ్య అవసరమయ్యే 37,978 టన్నుల్లో 33,874 టన్నులు ఇప్పటికే అందుబాటులో ఉంచారని, డిసెంబర్ చివరికి మరో 11,052 టన్నులు జిల్లాకు చేరనున్నాయని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు 26,996 టన్నుల యూరియా విక్రయించబడిందని, డిసెంబర్ 11 నుంచి వచ్చే 21 రోజుల కోసం అవసరమయ్యే 9,629 టన్నులపై, ప్రస్తుతం 7,730 టన్నులు జిల్లా స్థాయి కోఆపరేటివ్ సొసైటీలు, ఆర్ఎస్కెలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, జిల్లా వ్యవసాయ శాఖ ప్రకారం, ఎరువుల కొరత లేదని, దేశీయ ఉత్పత్తి, దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. నానో యూరియా, నానో డిఏపీ వంటి ఎరువులు కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఎమ్మార్పీ ధరను పరిశీలించి, తప్పనిసరిగా రసీదు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.

తిరుమలలో ప్రయోగాత్మకంగా రీసైకిల్ మిషన్ల ఏర్పాటుపై అదనపు ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ నెలలో ప్రయోగాత్మకంగా తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-5 (పిఎసి -5) లో ఏర్పాటు చేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు విశేష స్పందన రావడంతో తిరుమలలో ఈ మిషన్లను మరి కొన్నింటిని పరిశీలనాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.తిరుమలలో టెట్రాపాక్ మరియు టిన్ లలో పానీయాలను స్వీకరించిన అనంతరం భక్తులు ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ మెషిన్ల లో వేస్తే తిరుమలలో పరిశుభ్రత మరింత మెరుగు పడేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ విషయం పై తిరుమలలోని వ్యాపారులు, టెట్రా ప్యాక్ డీలర్లు కూడా తోటి వారిలో అవగాహన కల్పించాలని కోరారు.స్వచ్ఛ తిరుమలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడంలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లైమ్ రీసైకిల్ మెషిన్లపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని మెషిన్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వేంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధు సూదన్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, రెక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో మంత్రాలయ మఠాధిపతి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామిజి గురువారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటిడెంట్ రమేష్, ఇన్స్పెక్టర్ చలపతి, ఆలయ అర్చకులు బాబుస్వామి తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వారికి అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుచానూరులో భద్రత బలోపేతం

- మరో ఇద్దరు ఎస్సైలు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన తిరుచానూ రులో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ పోలీసులు చర్యలను వేగవంతం చేశారు. భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో మరో ఇద్దరు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ లు బాధ్యతలు స్వీకరించారు. ట్రైనీ ఎస్సైలుగా విధులు నిర్వహించిన టి.వి. సుధాకర్, సిద్ధారెడ్డిలు శిక్షణ పూర్తిచేసుకుని అధికారికంగా డ్యూటీలో చేరారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ దర్శనాల కోసం ఏకాలంలోనైనా వేలాదిమంది భక్తులు తరలివచ్చే తిరుచానూరు ప్రాంతంలో భద్రతా చర్యలు ఎప్పటికప్పుడు కీలకమవుతున్నాయి. ప్రస్తుతం ఒక సీఐ, ముగ్గురు ఎస్సైలు, పలు కానిస్టేబుళ్లు విధుల్లో ఉన్నప్పటికీ, పెరుగుతున్న భక్తుల సంఖ్య, పట్టణ విస్తరణ, ట్రాఫిక్ ఒత్తిడి దృష్ట్యా అదనపు సిబ్బంది అవసరమైందని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఇద్దరు ఎస్సైలు అదనంగా నియమించినట్లు తెలిపారు.

శ్రీవారిమెట్టు మార్గంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పర్యవేక్షణ

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీ వారం మెట్టు మార్గంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. రానున్న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కుని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు, శ్రీవారి మెట్టు నడక మార్గంలో టీటీడీ మరియు జిల్లా స్థాయి అధికారుల బృందం పర్యటించింది. టిటిడి ముఖ్య నిఘా మరియు భద్రతాది .కారితిరుపతి జిల్లా ఎస్పీ, ఎఎస్పి టిటిడి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పోలీస్ అధికారులు మరియు విజిలెన్స్ అధి కారులుఇంజనీరింగ్ విభాగం అధికా రులు,ఆరోగ్య విభాగం అధికారు లుతోపాటు పలువురాధికారులు పాల్గొన్నారు.భద్రతా

ఏర్పాట్లు: వైకుంఠ ఏకాదశి సందర్భంగా రద్దీని నియంత్రించడం, భక్తుల భద్రత కోసం పలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. నడక మార్గంలో విద్యుత్, తాగునీరు, క్యూలైన్ల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు. భక్తుల ఆరోగ్య సంరక్షణ, ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు మరియు పారిశుద్ధ్య నిర్వహణ. భక్తులకు అత్యుత్తమ సేవలు అందించేందుకు ఈ పర్యవేక్షణ జరిగింది.

కళలతోబాటు తెలుగు భాష పట్ల.. అభిరుచి పెంచిన బాలోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు బాలోత్సవం పలమనేరు పరిసర ప్రాంతాల విద్యార్థులలో వివిధ కళలతో పాటు తెలుగు భాష పట్ల అనురక్తిని పెంచిందని బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు, యుగంధర్ బాబు తెలిపారు. ఈనెల ఆరవ తేదీన పలమనేరులో 3,000 మందితో పలమనేరు బాలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే ఇందులో 160 మంది శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారు ఈనెల ఆరవ తేదీన పలమనేరులో 3,000 మందితో పలమనేరు బాలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే ఇందులో 160 మంది శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారు. అలాగే 182 మంది వివిధ వేషధారణలతో అలరించారు. 150 మంది ఏకపాత్రాభినయం చేసి ఔరా అనిపించారు. 170మంది చిత్రలేఖనంలో పాల్గొని అప్పటికప్పుడు ఇచ్చిన అంశంపై గీసిన చిత్రాలు ఆలోచింపజేసాయి. ఈ ప్రదర్శనలను తిలకించిన వారందరూ తమ పిల్లల చేత కూడా ప్రదర్శింపజేసి ఉంటే బాగుండునని అనుకుంటూ రేపటి సంవత్సరానికైనా తమ పిల్లలను కూడా బాలోత్సవంలో పాల్గొనేలా తయారు చేయాలనుకుంటూ వెళ్లడం శుభపరిణామం. చదరంగంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఇవి కాకుండా విద్యార్థులలో తెలుగు భాష పట్ల అభిరుచిని కలిగించేలా, వారిలో ఉన్న తెలుగు భాషా ప్రావీణ్యాన్ని పరీక్షించే విధంగా 11 రకాల అంశాలలో నాలుగు విభాగాలుగా పోటీలు నిర్వహించి నట్లు తెలిపారు. వీటిలో సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. మొత్తంగా 220 మందికి స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించామన్నారు. పాల్గొన్న వారందరికీ ప్రశంశాపత్రాలు పాల్గొన్న వారందరికీ ప్రశంశాపత్రాలు, పుస్తక బహుమతులు అందించడంతో పాల్గొన్న వారందరూ సంతోషంగా కనిపించారు. కార్యక్రమాన్ని తిలకించిన పెద్దల ందరూ పలమనేరు లాంటి చిన్న పట్టణంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించటం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. 3000 మందికి మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయటం మరో విశేషం. పలమనేరు బాలోత్సవంలో మొదటి సంవత్సరం 1500 మంది పాల్గొంటే రెండవ సంవత్సరం 3000 మంది పాల్గొన్నారు. రేపటి సంవత్సరానికి 5,000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉన్నందున రెండు రోజులపాటు బాలోత్సవాన్ని నిర్వహించాలనుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బాలోత్సవ నిర్వహణలో అధ్యక్ష కార్యదర్శులు పి తులసినాథం నాయుడు యుగంధర్ బాబు లతోపాటు కార్యనిర్వాహక సభ్యులు జీవి రమణ, మాధవరెడ్డి, పుష్ప,జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, సిద్ధార్థ, హిమజ,శ్రీపురం సీతారామయ్య, యల్లంపల్లి నరేంద్రబాబు, బాలాజీ, ఆనందబాబు, జె టి డి ధనంజయ, పి వి ఎస్ నరసింహులు, గిరిధరమూర్తి,హెల్పింగ్ హాండ్స్ శివ తదితరులు నిర్విరామ కృషి సలిపారు.

ప్రజా పాలనలో కూటమి ప్రభుత్వం విఫలం: పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - రొంపిచెర్ల: ప్రజాపాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన రొంపిచెర్ల మండలంలో శుక్రవారం పర్యటించి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు పేరుతో ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు తూతూ మంత్రంగా అమలు చేసి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం ప్రజలు బాగా అర్థమైందన్నారు. 18 నెలల కాలంలో చంద్రబాబు వైఎస్ఆర్సిపి నాయకులుకు, కార్యకర్తలు పై తప్పుడు

కేసులు పెట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. రైతులు పండించిన వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని విమర్శించారు. వరి, మామిడి, టమాట నిమ్మ,అరటి పంటలకు గిట్టుబాటు ధర అడిగితే వ్యవసాయం చేయడం వలన ఎవరు ఉపయోగం లేదని అందరూ మానుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో ప్రజలు, రైతులు, ఉద్యోగులు ఇప్పటికే విసిగిపోయారని అన్నారు. 18 నెలలకి ఇంతటి వ్యతిరేకత కనబడడం నేను ఎన్నడూ చూడలేదు అన్నారు. ప్రజలకు, రైతులకు ,ఉద్యోగులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి అని తెలిపారు .అనంతరం మండలంలోని కార్యకర్తలను పలకరించి కష్టసుఖాలను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి,మండల కన్వీనర్ కరీముల్లా, కమలాకర్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, దేవులపల్లి రామనారాయణరెడ్డి ,ఉదయ్ కిరణ్ రెడ్డి, గురు ,మంజూర్, తులసి నాయుడు, పెద్దిరెడ్డి దేవేందర్ రెడ్డి, దేవులపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.